# GLOBAL RESEARCH CANVAS

ISSN 2394-5427 multidisciplinary, peer-reviewed (refereed) journal

## NATIONAL SEMINAR

17-18 April-2023

**युवा पीढ़ी के समग्र विकास में शिक्षा, साहित्य और संस्कृति की भूमिका**

యువత సమగ్రాభివృద్ధి లో విద్య, సాహితీ ,సంస్కృతు ల పాత్ర

**Role of Education, Literature and Culture in the Holistic Development of Youth**

Executive Editor
Dr. P.K. jayalakshmi

Editor
Manoj kumar



St. Joseph's College for Women (A)
Visakhapatnam - 530 004
REACCREDITED BY NAAC & ISO 9001: 2015 CERTIFIED

'उठो, जागो और तब तक रुको नहीं जब तक कि तुम अपना लक्ष्य प्राप्त नहीं कर लेते'

# तेलुगु भाषा खंड

141-194

## యువత సమగ్రాభివృద్ధిలో విద్య, సాహితీ, సంస్కృతుల పాత్ర


1. యువత సమగ్రాభివృద్ధిలో మత్సర గుణము యొక్క ప్రభావం

ఆచార్య అయ్యగారి సీతారత్నం

2. యువతసమగ్రాభివృద్ధిలో వెలవెలబోతున్న విద్య, సాహితీ, సాంస్కృతిక విలువలు

డా. తరపట్ల. సత్యనారాయణ

3. విద్య – యువతను రేపటి నాయకులుగా ఎలా తీర్చుతుంది

డా. నిర్మల

4. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో యువత పాత్ర

బి. అనిత

5. విద్యా విలువలు – ఆవశ్యకత

డా. కనపాల జోసఫ్

6. రాయలసీమ కథలు - విద్యార్థుల విభిన్న ధోరణులు

కె. నాగరాజు

7. నేటి యువతకు ఆదర్శప్రాయమైన ఏకలవ్యుని విద్యాసముపార్జన

డా. ఓ. రామారావు

8. తెలుగు సాహిత్యం – యువత వ్యక్తిత్వ వికాసం

డా. కిలారి గౌరినాయుడు

9. యువత సమగ్రాభివృద్ధిలో విద్య, సాహితీ సంస్కృతి పాత్ర

కె. అమృతజోత్స్న

10. తెలుగు రాష్ట్రాలలో గిరిజనుల నృత్యాలు - ప్రదర్శన

డా. కె. బాను నాయక్

11. యువత సమగ్రాభివృదిలోసాహితీ సంస్కృతుల పాత్ర

డా. ఉమ్మిడి శాంతి

12. యువతకు స్ఫూర్తి విశ్వామిత్రుని కార్యదక్షత

వై. బుజ్జి

# నేటి యువతకు ఆదర్శప్రాయమైన ఏకలవ్యుని విద్యాసముపార్జన

**Dr. O.Rama Rao,**
Associate Professor in Sanskrit,
Govt. Degree College (Men),
Srikakulam.
Cell No.9160914844
E-Mail: ramaraoommi@gmail.com

**పరిచయం:**

వేదవ్యాస మహర్షి విరచితమైన సంస్కృత మహాభారతం సాహితీ లోకంలో ప్రఖ్యాతి గాంచింది. ఏకలవ్యుని విద్యాసముపార్జన మహాభారతంలో ఉన్న ఆదిపర్వం నుండి గ్రహింపబడింది. మన పురాణాదులలో విద్య యొక్క ప్రాముఖ్యం ఉట్టంకించబడింది. విద్య వలనే వ్యక్తులకి సమగ్ర వ్యక్తిత్వం అనేది ఏర్పడుతుంది. విద్య యొక్క ప్రయోజనాలని గురించి హితోపదేశం, మహాభాగవతం ఈ విధంగా పేర్కొంటున్నాయి.

విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతామ్ ।
పాత్రత్వా ద్ధన మాప్నోతి, ధనా ద్ధర్మం తత స్సుఖమ్ ॥

- హితో 1 - 6

విద్య వినయాన్నిస్తుంది. వినయం వల్ల యోగ్యత, యోగ్యత వల్ల ధనం, ధనం వల్ల ధర్మం , ధర్మం వల్ల ఇహపరలోక సౌఖ్యాలు మానవుడు పొందుతాడు.

ఉ. చదువనివాడజ్ఞుండగు
జదివిన సదసద్వివేక చతురత గలుగం:
జదువగ వలయును జనులకు
జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ :

పో భాగ - 7 - 130

చదువు చాల ముఖ్యం. చదువుకోనివాడు అజ్ఞానిగా ఉంటాడు. చదువుకొంటే తెలివితేటలు బాగా వస్తాయి. ఇది మంచీ, ఇది చెడూ అనే వివేకం కలుగుతుంది. మనిషి అయిన ప్రతీవాడు తప్పకుండా చదువుకోవాలి. మంచి గురువుల దగ్గర చదివిస్తాను. చదువుకో నాయనా: " అని తండ్రి హిరణ్యకశిపుడు తన కొడుకు ప్రహ్లాదునితో అన్నాడు.

ఈ సందర్భంగా నేటి యువతకి ఏకలవ్యుని విద్యాసముపార్జన ఏ విధంగా ఆదర్శ ప్రాయమైందో నిరూపించడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

**ఏకలవ్యుని వృత్తాంతలో చింతనీయాంశాలు:**

1. విద్యాభిలాష కలిగి ఉండటం - ఉత్కృష్టులైన గురువులని ఎంపిక చేసుకోవడం.
2. నైరాశ్యం లేకపోవడం - పట్టుదల కలిగి ఉండటం - విలక్షణ మార్గంలో విద్య నేర్వడం.
3. కఠోరమైన శిక్షణతో విద్యాసముపార్జనలో ఉన్నత స్థితిని పొందటం.
4. సమయానుగుణంగా స్వీయ అసమాన విద్యా ప్రదర్శన చేయడం.

**7. గుర్వాజ్ఞ పరిపాలనా ధర్మనిర్వహణం :**


తన దగ్గరకు వచ్చిన ఆచార్యుని చూడగానే ఏకలవ్యుడు పాదాభివందనం చేసి, నేను మీ శిష్యుడను అని పలికెను. "నీవు నా శిష్యుడవైతే నాకు గురుదక్షిణ ఇవ్వమని కోరగా , " మీరు ఎలా ఆజ్ఞాపిస్తే అలా చేస్తాను అని పలకగా, అయితే నీ కుడిచేతి బొటన వేలు ఇమ్మనమని ద్రోణుడు అడుగుగా, ఏకలవ్యుడు ఏమాత్రం సంకోచించకుండా, సంతోషంగా బొటన వేలును ఖండించి ద్రోణునకు ఇచ్చాడు.

తతో ద్రోణోZబ్రవీద్ రాజన్ ఏకలవ్యమిదం వచ: ।
యది శిష్యోZసి మే వీర వేతనం దీయతాం మమ॥
కిం ప్రయచ్ఛామి భగవన్ ఆజ్ఞాపయతు మాం గురు: ।
న హి కించిదదేయం మే గురవే బ్రహ్మవిత్తమ ॥
తమబ్రవీత్ త్వయాంగుష్ఠ: దక్షిణో దీయతామితి ।
ఏకలవ్యస్తు తచ్ఛ్రుత్వా వచో ద్రోణస్య దారుణమ్ ॥
తథైవ హృష్టవదన: తథైవాదీనమానస: ॥
ఛిత్త్వాZవిచార్య తం ప్రాదాత్ ద్రోణాయంగుష్ఠమాత్మన:

మహాభారతం – అ. 131. శ్లో.54,55,56,58

**ముగింపు :**

ధర్మాధర్మాలు, సత్యాసత్యాలు, న్యాయాన్యాయాల చర్చను పక్కన పెట్టి , ఏకలవ్యుని వృత్తాంతం ద్వారా యువత విద్యాభిలాష కలిగి ఉండటం, సద్గురువుల నాశ్రయించవలసిన ఆవశ్యకాన్ని గుర్తించడం విద్యా సముపార్జనలో నైరాశ్యానికి లోనుకాకపోవడం, కఠోరమైన శిక్షణతో ప్రతిభాసంపన్నులు కావడం, విచక్షణతో విలక్షణమైన వ్యక్తిత్వంతో కాలానికి ఎదురొడ్డి నిలిచి, అనసూయత్వం, ఆత్మపరిశీలనా సద్గుణాలతో శాశ్వత యశస్సును సాధించాలనే కాంక్షను పెంపొందించుకోవలసి ఉంటుంది.


సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
₹5.50
సమాజం పట్ల బాధ్యత అవసరం